

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

ఎన్డీఏకి మద్దతివ్వాలని ముస్లింల సమావేశం నిర్ణయం 7

జగన్‌పై రాయి దాడి పెద్ద డ్రామా: చింతమనేని 10



# ఉత్తరాంధ్రపై రెడ్ల పెత్తనమేంటి?

2

- జగన్‌కు ఆస్తులపైనేగాని ప్రజలపై ప్రేమ లేదు
- ఉత్తరాంధ్ర సాగునీటి రంగాన్ని నాశనం చేశాడు
- ఇప్పుడు గులకరాయి డ్రామా మొదలెట్టాడు
- తప్పులు చేసి నెపం నెట్టడంలో జగన్ దిట్ట
- అధికారంలోకి రాగానే భోగాపురంపై దృష్టిపెడతా
- మూతబడిన పరిశ్రమలను తెరిపించి ఉద్యోగాలిస్తా
- ఫస్ట్ టైం ఓటర్లు కూటమినే బలపర్చాలి..
- కూటమితోనే ఉత్తరాంధ్ర సంపూర్ణ అభివృద్ధి
- రాజాం ప్రజాగళంలో చంద్రబాబు ఉద్ఘాటన

## ఉరకలేసిన ఉత్తరాంధ్ర!

ప్రజాగళం సభలకు పోటెత్తిన జనం

- వివరాలు 5 వేజీలో..



4

### రాయి విసిరిన చేయి ఎవరిదో.. దాని వెనకున్నదెవరో తేలాలి

-పవన్



8

### కార్యకర్తల కుటుంబాలకు అండగా భువనేశ్వరి

నిజం గెలవాలి యాత్ర దిగ్విజయంగా ముగిసిందన్న ఎమ్మెల్సీ పంచుమర్తి

## మూడు రోజులైనా దొరకని గులకరాయి

3

- పోలీసుల దర్యాప్తు తీరుతో విస్తుపోతున్న రాష్ట్ర ప్రజలు
- ముఖ్యమంత్రి బస్సు యాత్రకు తగిన భద్రత కల్పించామన్న విజయవాడ పోలీస్ బాసు
- రాయి విసిరిన వారి ఆచూకి తెలిపితే రెండు లక్షల బహుమతి ప్రకటన
- జగన్‌పై హత్యాయత్నంలో రౌడీ షీటర్లను విచారించిన పోలీసులు
- ముందుకు సాగని విచారణతో బలపడుతున్న పలు అనుమానాలు
- జగన్‌కు తగిలిన రాయే దొరక్కపోతే విసిరిన వారిని పట్టుకునేదేలా?

### రాయిదాడిపై సీబీఐ విచారణ జరిపించాలి

- గవర్నర్‌కు ఎన్డీఏ నేతల ఫిర్యాదు



7



### భద్రతా వైఫల్యమే రాయిదాడికి కారణం

- అశోక్‌బాబు

9

## అమ్మఒడి డబ్బులతో ఫీజులు కట్టుకోమంటారా

- విజయ్‌కుమార్

- వివరాలు 8 వేజీలో..



జగనాసుర రక్త చరిత్రను చంద్రబాబుకు అంటగట్టి
రాసిన అబద్ధలే సాక్షిలో వందసార్లు రాస్తే నమ్మరు జనం

తానే గీయించుకున్న కోడికత్తి గీతకు
సీఎంగా చంద్రబాబుదే బాధ్యతన్నాడు జగన్
మరి.. నేటి గులకరాయి గీతకు
సీఎంగా జగన్‌రెడ్డిదే బాధ్యత కాదా?

బీసీని చంపి బైరైటీస్ గనిని కబ్జా చేశారు
బాబాయిని చంపించి సీఎం సీటెక్కారు
ఆది నుంచి నేటి దాకా హత్యలతోనే
జగన్ కుటుంబ వైభోగం తెలియందెవరికి?

జగనాసుర రక్త చరిత్రను చంద్రబాబుకు అంటగట్టి
రాసిన అబద్ధలే వందసార్లు సాక్షిలో రాస్తే నమ్మరు జనం

- గురజాల

చైతన్యరథం



# ఉత్తరాంధ్రపై రెడ్ల పెత్తనమేంటి?

- జగన్‌కు ఆస్తులపైనేగాని ప్రజలపై ప్రేమ లేదు
- ఉత్తరాంధ్ర సాగునీటి రంగాన్ని నాశనం చేశాడు
- ఇప్పుడు గులకరాయి డ్రామా మొదలెట్టాడు
- తప్పులు చేసి నెపం నెట్టడంలో జగన్ దిట్ట
- అధికారంలోకి రాగానే భోగాపురంపై దృష్టిపెడతా
- మూతబడిన పరిశ్రమలను తెరిపించి ఉద్యోగాలిస్తా
- ఫస్ట్ టైం ఓటర్లు కూటమినే బలపర్చాలి..
- కూటమితోనే ఉత్తరాంధ్ర సంపూర్ణ అభివృద్ధి
- రాజాం ప్రజాగళంలో చంద్రబాబు ఉద్ఘాటన

రాజాం (చైతన్యరథం): జగన్‌రెడ్డికి ఉత్తరాంధ్ర ప్రజలపై ప్రేమ లేదు. ఇక్కడి భూములపైనే అతని ప్రేమంతా. వేదికనుంచి సూటిగా అడుగుతున్నా, ఉత్తరాంధ్రలో బీసీలు లేరా? ఈ ప్రాంతంపై రెడ్ల పెత్తనమేంటి? విజయసాయిరెడ్డి, సుబ్బారెడ్డి ఎక్కడి వాళ్లు? అని చంద్రబాబు ప్రశ్నించారు. ప్రజాగళం ఎన్నికల ప్రచార సభల్లో భాగంగా సోమవారం రాజాం సభలో చంద్రబాబు మాట్లాడారు. బీసీలను జగన్ దగా చేశాడని అంటూ, టీడీపీ బీసీలకు ఇచ్చిన 30 సంక్షేమ పథకాలను రద్దు చేసిన ద్రోహి అని నిందించారు. సాధారణ కార్యకర్తలను అసాధారణ నాయకులు చేయాలన్నది తన పార్టీ సిద్ధాంతంగా చెబుతూ, సామాన్యుడైన అప్పలనాయుడిని ఎంపీ అభ్యర్థిగా ఇక్కడ నిలబెట్టామని, ఆయనను గౌరవించడం అంటే విజయనగరాన్ని గౌరవించినట్టే నన్నారు. జగన్‌రెడ్డి, విజయసాయిరెడ్డి, సుబ్బారెడ్డిల బోడి పెత్తనాలు విజయనగరంలో చెల్లవని చంద్రబాబు తెగేసి చెప్పారు. విజయనగరం జయకేతనం చూపిస్తుంటే, వైసీపీపై విశాఖ విరుచుకుపడుతుందని, కురుక్షేత్ర యుద్ధానికి సన్నద్ధమైన ఉత్తరాంధ్ర ఉత్సాహం చూస్తుంటే.. ఎన్డీయే 35స్థానాల్లో విజయం సాధించడం ఖాయంగా కనిపిస్తోందని చంద్రబాబు అన్నారు. ఉత్తరాంధ్ర బాగుపడాలంటే నీళ్లు కావాలని, అదే సమయంలో మౌలిక సదుపాయాలు కల్పించుకుని పిల్లలను చదివించి ఉన్నత స్థానాలకు తీసుకెళ్లాలని చంద్రబాబు అన్నారు.

### సాగునీటి రంగాన్ని నాశనం చేసిన జగన్

టీడీపీ 5 ఏళ్లల్లో ఉత్తరాంధ్ర జలవనరుల ప్రాజెక్టులకు 1600 కోట్లు వెచ్చిస్తే, జగన్‌రెడ్డి 594 కోట్లే ఖర్చు చేశాడని చెబుతూ, ఉత్తరాంధ్ర సాగునీటి రంగాన్ని నాశనం చేసిన దుర్మార్గుడు జగన్ అని చంద్రబాబు దుయ్యబట్టారు. పోలవరం ప్రాజెక్టు పూర్తిచేసి ఉత్తరాంధ్రకు జలాలివ్వాలన్న కలను జగన్ రెడ్డి నాశనం చేశాడన్నారు. తెదేపా, వైసీపీ ప్రభుత్వ హయాంలో సాగునీటి ప్రాజెక్టులకు కేటాయింపులను వివరిస్తూ -సుజల స్రవంతికి మనం రూ.2వేల కోట్లు ఖర్చు పెట్టాం. జగన్‌రెడ్డి 5ఏళ్లల్లో రూ.5 కోట్లే వెచ్చించాడు. తారక రామతీర్థసాగర్ ప్రాజెక్టుకు టీడీపీ రూ.284 కోట్లు ఖర్చు పెడితే, జగన్ రూ.76 కోట్లకు పరిమితమయ్యాడు. మహేంద్రతనయ ఆఫ్ షోర్‌కి టీడీపీ రూ.553 కోట్లు ఖర్చుపెడితే, జగన్ ఖర్చుపెట్టింది కేవలం రూ.26 కోట్లు. తోటపల్లికి రూ.237 ఖర్చుపెడితే, జగన్‌రెడ్డి గజపతి బ్రాంచి కెనాల్‌తో కలిపి పెట్టిన ఖర్చు రూ.61 కోట్లు. వంశధార ఫేజ్ 2కి రూ.420 కోట్లు, వంశధార-నాగావళి అనుసంధానానికి రూ.145 కోట్లు ఖర్చు పెడితే, రెండు ప్రాజెక్టులకూ జగన్ పైసా విదల్చలేదు. సొంత నీలిపత్రిక సాక్షికి, సలహాదారులకు దోచిపెట్టిన సొమ్ములు ఉత్తరాంధ్ర ప్రాజెక్టులకు వెచ్చించివుంటే -జలవనరులు పుష్కలంగా అంది ఉండేవని చంద్రబాబు అన్నారు.

### భోగాపురం ఎయిర్ పోర్టుకు జగన్ అన్యాయం

ఉత్తరాంధ్ర గడ్డమీద పుట్టిన జీఎంఆర్‌కు శంషాబాద్ ఎయిర్‌పోర్టు బాధ్యతలు అప్పగించానని, హైదరాబాద్ ఇప్పుడు ప్రపంచంతో అనుసంధానమైందని బాబు గుర్తుచేశారు. అలాగే ఈ ప్రాంతంలోను 2.7వేల ఎకరాలు సేకరించి భోగాపురం ఎయిర్ పోర్టు తెచ్చామన్నారు. టీడీపీ మళ్లీ అధికారంలోకి వచ్చివుంటే 2020నాటికి పూర్తయ్యేదని, ఈ ప్రాంతానికి పరిశ్రమలు వచ్చి ఉండేవన్నారు. 'కాని తిక్కలోడు రివర్స్‌చేసి టెండర్ మళ్లీ పిలిచాడు. మళ్లీ శంకుస్థాపన చేశాడు. భోగాపురం పూర్తి కాకపోవ దానికి జగనే కారణం. జగన్ మతిస్థిమితం లేని మానసిక రోగి' అని ధ్వజమెత్తారు. ఉత్తరాంధ్రకు తీరని అన్యాయం చేసింది ముమ్మాటికీ జగనేనని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖకు దగ్గరలో 550 ఎకరాలతో గిరిజన వర్శిటీని ప్లాన్ చేస్తే, జగన్ రివర్స్ టెండరింగ్‌తో ఎక్కడికి వెళ్లిందో తెలీదం లేదన్నారు. భావనపాడు పోర్టుకు శంకుస్థాపన చేసి టెండర్లు పిలిస్తే, డబ్బులకు కక్కుర్తిపడి జగన్ వేరే వాళ్లకు టెండర్లు అప్పగించాడన్నారు. టీడీపీ చేపట్టిన పనులు పూర్తైవుంటే ఈ ప్రాంతం హైదరాబాద్ కంటే మెరుగ్గా అభివృద్ధి చెంది ఉండేదన్నారు. వైసీపీ కబ్జాలతో విశాఖ విలవిల్లాడిందని దుయ్యబట్టారు. తాను ఉత్తరాంధ్రకు పరిశ్రమలు తెస్తే, జగన్ భూసెటిల్‌మెంట్లు తెచ్చాడన్నారు. తాను విశాఖకు వాణిజ్య రాజధానిగా చేస్తే, జగన్ గంజాయి, డ్రగ్స్ రాజధానిగా చేశాడన్నారు. టీడీపీ హయాంలో అదానీ, లూలూ, ఫ్రాంక్లిన్ టెంపుల్‌టన్ వంటి మల్టీ నేషనల్ కంపెనీలను తెస్తే జగన్ తరిమేశాడన్నారు. టీడీపీ హాయంలో మెడ్‌టెక్ జోన్ వచ్చి, దేశంలోనే మెడికల్ పరికరాలు తయారు చేసే కేంద్రంగా తయారయ్యిందని, 10వేల మందికి ఉద్యోగాలు వచ్చాయన్నారు. దాన్నీ మూతస్థితికి తేవాలని చూశాడని, కేంద్రం అడ్డుపడటంతో ఆగాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.



### రాష్ట్రానికి పూర్వ వైభవం తేవాలన్నదే కోరిక

ఏపీ డ్రైవర్ సీబీఎన్ అని చంద్రబాబు ఉత్సాహంగా ప్రకటించారు. 14ఏళ్లు సమర్థ ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని నడిపిస్తే,జగన్ ఐదేళ్లలో సర్వనాశనం చేశాడని అంటూ, నష్టపోయిన రాష్ట్రాన్ని గట్టెక్కించాలన్నదే తన ఆశయమని చంద్రబాబు వివరించారు. ప్రజలంటే అభిమానం, బాధ్యతవున్న పవన్‌కల్యాణ్ నా ఆశయానికి బలమయ్యారని, ఎన్ని రకాలుగా వైసీపీ ఇబ్బందులు పెట్టినా మడమ తిప్పని నాయకుడిగా నిలబడ్డాడని ప్రశంసించారు. నరేంద్రమోదీనే మూడోసారి ప్రధాని అవ్వబోతున్నారని అంటూ, బీజేపీ, టీడీపీ, జనసేన కలిసి ఎన్నికలకు వెళుతున్నాం. మోదీ గ్యారెంటీ స్కీంలు, టీడీపీ సూపర్ పథకాలు ప్రజల్లో వెలుగులు నింపడం ఖాయం, ప్రజా కూటమి గెలవడం ఖాయమన్నారు. గతానికి మించి మెరుగైన పాలనతో రాష్ట్ర ప్రజల రుణం తీర్చుకుంటానని చంద్రబాబు హామీ ఇచ్చారు.

### ప్రజలు కష్టాల్లో ఉన్నపుడు నా కుటుంబం అండగా ఉంది

పేదలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించే హక్కు నాకుందని చంద్రబాబు అన్నారు. అలా ప్రశ్నిస్తున్నందుకే తనపై వైసీపీ దాడులకు తెగబడుతుందన్నారు. జగన్‌పై గులకరాయి పడితే తెలుగు జాతిపై దాడిగా సజ్జల అభివర్ణిస్తున్నాడు. నాపైన రాళ్లు రువ్వినపుడు ఆ ఇంగితం ఏమైంది అని ప్రశ్నించారు. 'ఏరోజూ నా భార్య బయటకు రాలేదు. అసెంబ్లీలో అలాంటి వ్యక్తిపై నిందలు వేశారు. ఒక ఆడబిడ్డకు ఇచ్చే గౌరవం ఇదేనా? అని ప్రశ్నించారు. నన్ను వైసీపీ ఇబ్బందులకు గురి చేసినపుడు చూసి తట్టుకోలేక 203 మంది ప్రాణాలు వదిలారు. అలా ప్రజలు కష్టాల్లో ఉన్నపుడు నా కుటుంబమే అండగా ఉంది. 'నిజం గెలవాలి' కార్యక్రమం తీసుకుని రాష్ట్రమంతా తిరిగి బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందించారు. పిల్లలను ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్‌లో చదివిస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రం మొత్తంమ్మీద 9079 కిలోమీటర్లు తిరిగి ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని నిలదీశారు. నేను జైల్లో ఉన్నప్పుడు వారానికి రెండురోజులు ములాఖాత్ ఇస్తే నా కుటుంబమే నాలో ధైర్యాన్ని నింపిందని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు.

### ఫస్ట్ టైం ఓటర్ల ఓటు కూటమికే

ఫస్ట్ టైం ఓటర్లు జాగ్రత్తా? మీ ఓటు కూటమికి వస్తే అప్పుడు మీకు ఉద్యోగాలు వస్తాయి, మీ భవిష్యత్ బాగుంటుందని చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వస్తే 25లక్షల ఉద్యోగాలిస్తాం. భోగాపురం ఎయిర్ పోర్టును ఏడాదిన్నరలో పూర్తి చేస్తాం. రూ.3వేలు నిరుద్యోగ భృతిని ఇస్తాం. ఆడబిడ్డ నిధి కింద ఒక్కొక్కరికి రూ.1,500 చొప్పున ఎంత మందివుంటే అందరికి ఇస్తాం, తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది విద్యార్థులుంటే ఒక్కొక్కరికి రూ.15వేలు చొప్పున అందరికీ ఇస్తాం. వంట గ్యాస్ 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తాం. ఆర్టీసీ బస్సుల్లో ఆడబిడ్డలకు ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. కేంద్రం సహకారంతో డ్వాక్రా సంఘాల అభివృద్ధి చేసి ఆడబిడ్డలను లక్షాధికారులను చేసే బాధ్యత తనదన్నారు. అలాగే ఒక్కో రైతుకు ఏడాదికి రూ.20వేలు ఇస్తామని, ప్రతి పేదవాడికి రూ.4వేల పింఛన్, ఏప్రిల్ నుంచి అమలు చేస్తామన్నారు. బీసీలకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తామన్నారు. పేదవాళ్లను ఆదుకోవడానికి కేంద్రం గరీబీ కింద రేషన్ బియ్యం కొనసాగిస్తుందన్నారు. వాలంటీర్ల జీతాలు రూ.10వేలు చేసామని, స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా ఒక్కొక్కరు లక్షలు సంపాదించే మార్గం చూపిసానన్నారు.

### రాష్ట్రాన్ని నేరాలకు అడ్డాగా మారుస్తున్నారు

గులకరాయి తగిలిందని జగన్ డ్రామా మొదలెట్టాడని, విద్యుత్ నేనే తీయించినట్టు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. బాబాయ్‌ని గొడ్డలి వేటు వేసి గుండెపోటు అని నాటకాలాడాడన్నారు. తాను చేసిన నేరాలను వేరే వాళ్లపై తోసేసే దిట్ట. బాధితులను నిందితులుగా చేసి జైల్లో పెట్టారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నేరాల అడ్డగా మారుస్తారా? రాజాంని పులివెందులుగా మారుస్తారా? నాగావళిలో ఇసుక దొరుకుతుందా? ఎమ్మెల్యే జోగులు, ఎమ్మెల్సీ విక్రాంత్, జడ్పీ ఛైర్మన్ చిన్నశీనులు దోచుకున్నారు. నేరగాళ్లను, దోపిడీగాళ్లను ఎన్నికల్లో తరిమికొట్టాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

### మూతపడిన పరిశ్రమలను తెరిపించి ఉద్యోగాలిస్తాం

పాలకొండ రోడ్డు బ్రహ్మాండంగా తీర్చిదిద్దుతానని, రాజాంకు బెటర్ రింగ్ రోడ్డు తీసుకుస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. మూతబడిన పరిశ్రమలను తెరిపిస్తాం. టిడ్కో ఇళ్లను వెంటనే ఇస్తాం. పేదవాళ్ల అందరికి 2 సెంట్ల భూమిని ఇప్పిస్తాం. కేంద్రంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇస్తాం. ఇప్పుడు జగన్ ఇచ్చిన ఇళ్లను రద్దు చేయకుండా వాటిని కొనసాగిస్తాను. నాగావళి బలసరి రేవుపై వంతెన పూర్తి చేస్తా. తోటపల్లి ప్రాజెక్టు కాల్వలు పూర్తి చేస్తాను. జగన్ రద్దుచేసిన సంక్షేమ పథకాలు పునరుద్ధరిస్తానని చెబుతూ, చెట్టుకు పోసిన నీరు ఎలా వృథా కాదో ఎన్డీయేకి వేసిన ఓటూ వృథా కాదు, మీకు ఫలాలిస్తుంది అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

చైతన్యరథం



# ఉత్తరాంధ్రకు నేనున్నా

- అన్నివిధాలా అభివృద్ధికి నాదీ బాధ్యత
- యువతను దగా చేసిన జగన్
- చేపట్టవలసిన పనులు చాలా ఉన్నాయి
- అధికారంలోకి రాగానే అన్నీ పూర్తి చేస్తా
- కూటమి అభ్యర్థులను గెలిపిచే పూచీ మీది
- పలాస ప్రజాగళం సభలో చంద్రబాబు

పలాస (చైతన్యరథం): రాష్ట్రంలో దొంగలు పడ్డారు. మనందరం రాష్ట్రాన్ని కాపాడుకోవాలి. అందుకు అందరూ సిద్ధంగా ఉండమని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు పిలుపునిచ్చారు. పలాసకు అనేకసార్లు వచ్చినా.. ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరుకావడం ఆనందంగా ఉందన్నారు. ప్రజాగళానికి ఆదరణ పెరగడం అంటే, ప్రభుత్వ వ్యతిరేకత పెరుగుతున్నట్టేనని అన్నారు. వైసీపీని మట్టి కరిపించడానికి తెలుగు తమ్ముళ్లు, జన సైనికులు, కమలం శ్రేణులు సిద్ధంగా ఉన్నట్టు కనిపిస్తోందన్నారు. ఉత్తరాంధ్ర ఊసెత్తగానే సమర్థనాయకుడు ఎర్రన్నాయుడు గుర్తొస్తారని, ఆయన లేని లోటు తెలుగుదేశం పార్టీకి తీరనిదన్నారు. తండ్రికి తగ్గ బిడ్డ రామ్మోహన్‌నాయుడు రెండుసార్లు ఎంపీ అయ్యాడని, మూడోసారి ఎంపీ చేయడానికి మీరు సిద్ధంగా ఉండాలన్నారు. ఆ రోజుల్లో ప్రజలు, రైతుల కోసం శ్రీకాకుళంనుంచి చెన్నైకి రైతుమార్చ్‌పెట్టిన మహానాయకుడు గౌతులచ్చన్న.అలాంటి గొప్ప కుటుంబం నుంచి వచ్చిన గౌతు శిరీష వైసీపీ వైఖరిని భరించలేక బయటకు వచ్చారని,ఆమెను గెలిపించుకుని వైసీపీకి బుద్ధి చెప్పాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.

హుద్‌హుద్ తుపాను సమయంలో రెండువారాల పాటు ఇక్కడే బస్సులోనే ఉండి పరిస్థితిని చక్కదిద్దానని బాబు గుర్తు చేశారు. తిత్లీ తుపాను సమయంలోనూ ఇక్కడే ఉండిపోయి బాధితులతో కలిపి దసరా చేసుకున్నానన్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం కలగకుండా చర్యలు తీసుకోగలిగామని, అప్పుడు పాదయాత్రలో ఇక్కడేవున్న జగన్ కనీసం బాధితులను పరామర్శ కూడా చేయలేదన్నారు. ప్రజలు కష్టంలోవుంటే జగన్‌కు పట్టకపోవడం దారుణమన్నారు. మీకు కష్టమొస్తే ఆదుకోవడానికి గౌతు శిరీష, రామ్మోహన్‌నాయుడు ముందుంటారని, ఇద్దరినీ గెలిపించుకునే బాధ్యత మనదేనన్నారు. ఉత్తరాంధ్రకు తాగునీటి ప్రాజెక్టులు తేవడంలో ఎర్రన్నాయుడి పాత్ర మర్చిపోలేమని, కిడ్నీ బాధితులకు మొట్టమొదటిసారి పింఛను ఇచ్చిన పార్టీ తెలుగుదేశం అన్నారు. ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ బాధితుల సమస్యలను పవన్ కల్యాన్ నా దృష్టికి తెచ్చినప్పుడు వెంటనే స్పందించి డయాలసిస్ సెంటర్లు పెట్టి బాధితులకు అండగా నిలిచామన్నారు. కిడ్నీ సమస్య శాశ్వత నివారణ సంకల్పంతో రిసెర్ఛ్ సెంటర్లు ఏర్పాటు చేయాల్సివున్నా, వైసీపీ ప్రభుత్వం దెబ్బతీసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### జగన్ యువతను దగా చేశాడు

ప్రభుత్వ ఉద్యోగాల్లో బాగా రాణించేది ఉత్తరాంధ్ర యువతే. రాష్ట్రంలో ఎక్కువమంది డిఫెన్స్‌లో పనిచేసేది శ్రీకాకుళం జిల్లా యువతే. దేశం కోసం వీరోచితంగా పోరాడే శక్తి, పట్టుదల జిల్లా యువతకు ఉందని చంద్రబాబు కితాబునిచ్చారు. జాబ్ క్యాలెండర్, డీఎస్సీ పేరుతో యువతను జగన్ మోసం చేశాడన్నారు. టీడీపీ హయాంలో మొత్తం 11 డిఎస్సీలు ఇచ్చామని, టీచర్లలో 70శాతం టీడీపీ హయాంలో ఉద్యోగాలు పొందినవారేనన్నారు. కూటమి అధికారంలోకి రాగానే తొలి సంతకం డీఎస్సీపైనే పెడతానన్నారు. ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ప్రభుత్వ ఖాళీలు భర్తీ చేస్తామన్నారు. పోలీస్ శాఖలో ఖాళీలను భర్తీ చేస్తామని, ఉద్యోగులు ఆత్మగౌరవంతో పనిచేసే విధంగా పీఆర్సీ, డీఏలు చెల్లిస్తామన్నారు. బాబు వస్తేనే జాబు వస్తుందన్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ -ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తానన్నారు. విశాఖ నుంచి భావనపాడు వరకూ బీచ్‌రోడ్డును తీసుకెళ్లి.. పరిశ్రమలు తీసుకొచ్చి టూరిజాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. దీనివల్ల ఉద్యోగాల కోసం బయటకు వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు.



### కిడ్నీ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేస్తా

ఉత్తరాంధ్ర సుజల ప్రవంతి ద్వారా గోదావరి నీళ్ల వంశధారకు తీసుకురావాలని, వంశధార నీళ్ల బారువా వరకు తీసుకెళ్లాలనేది తన ఆలోచనగా చంద్రబాబు చెప్పారు. జీడిపప్పు ధరలు విపరీతంగా పడిపోయి ఇక్కడి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 80 కేజీల బస్తా రూ.16 వేల నుంచి రూ.7 వేలకు పడిపోయింది. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే జీడి పంటల కోసం బోర్డు ఏర్పాటు చేయడమే కాకుండా గిట్టుబాటు ధర కల్పిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. మహేంద్ర ఆఫ్ షోర్ పూర్తి చేస్తామని, కిడ్నీ రీసర్ఛ్ సెంటర్ ఏర్పాటు చేసి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. ఉద్యాన వనాలు కాపాడుతామని, వంశధార కాలువ సిమెంటు లైనింగ్ వేస్తామని, పలాసలో ట్రాఫిక్ సమస్య పరిష్కరిస్తామని, ఐటీడీఏ ఏర్పాటు చేస్తామన్నారు. పలాసలో రైతు బజారు తెరిపిస్తామని, డిఫెన్స్ అకాడమి, ఐయస్ఐ ఆస్పత్రి, స్కిల్ డెవలఫ్ సెంటరు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. 1900 టిడ్కో ఇళ్లు పూర్తి చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు.

### రాష్ట్ర పునర్నిర్మాణ సంకల్పంతోనే కూటమి

రాష్ట్ర పునర్నిర్మాణ సంకల్పంతోనే తెదేపా, జనసేన, బీజేపీ కలిశాయని చంద్రబాబు వివరించారు. రాష్ట్రం బాగుపడాలంటే వైసీపీని తుదముట్టించక తప్పదన్నారు. ఆ సంకల్పాన్ని నెరవేర్చడానికే మూడు పార్టీలు కూటమి కట్టాయని, ఎన్డీయే భాగస్వాములయ్యామని వివరించారు. అభివృద్ధి-సంక్షేమం-ప్రజాస్వామ్య పరిరక్షణే తమ ధ్యేయమని చంద్రబాబు వివరించారు.

# మూడు రోజులైనా దొరకని గులకరాయి

- పోలీసుల దర్యాప్తు తీరుతో విస్తుపోతున్న రాష్ట్ర ప్రజలు
- ముఖ్యమంత్రి బస్సు యాత్రకు తగిన భద్రత కల్పించామన్న విజయవాడ పోలీస్ బాసు
- రాయి విసిరిన వారి ఆచూకి తెలిపితే రెండు లక్షల బహుమతి ప్రకటన
- జగన్‌పై హత్యాయత్నంలో రౌడీ షీటర్లను విచారించిన పోలీసులు
- ముందుకు సాగని విచారణతో బలపడుతున్న పలు అనుమానాలు
- జగన్‌కు తగిలిన రాయే దొరక్కపోతే విసిరిన వారిని పట్టుకునేదేలా?

అమరావతి, చైతన్యరథం: శనివారం ఎవరో విసిరిన రాయి తగిలి గాయమైన వ్యక్తి సామాన్య వ్యక్తి కాదు సాక్ష్యాత్తూ రాష్ట్రానికి ముఖ్యమంత్రి. రాయి తగిలిన వెంటనే పోలీస్ యంత్రాంగమంతా అప్రమత్తమైపోయారు. ఘటన జరిగిన మరుక్షణం ఆ ప్రాంతాన్ని జల్లెడ పట్టారు. ముఖ్యమంత్రికి రాయితగలడం భద్రతా వైఫల్యం అని ఆరోపణలు రావడంతో.. తాము తగినంత భద్రతా ఏర్పాటు చేశామని, అయినప్పటికీ చీకట్లో ఒక వ్యక్తి బలంగా రాసి విసరడంతో ముఖ్యమంత్రికి రాయి తగిలిందని విజయవాడ సీపీ క్రాంతిరాణా టాటా చెప్పారు. సీసీ టీవీ ఫుటేజ్‌లను పరిశీలించామని, యాత్రలో పాల్గొన్న ప్రజలు సెల్‌ఫోన్లో చిత్రీకరించిన వీడియోలను చూశామని తెలిపారు. దర్యాప్తునకు 8 బృందాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సీఎం భద్రతలో భాగంగానే ముందస్తుగా కరెంట్ సరఫరా నిలిపివేసినట్లు తెలిపారు. ఈ ఘటనలో పోలీసులు రౌడీషీటర్లను విచారించారు. అయితే రాయి విసిరిన ఘటన జరిగి మూడు రోజులు గడిచినా ఇంతవరకు రాయి విసిరిన వ్యక్తిని కనిపెట్టలేకపోయారు. చివరకు విజయవాడ సీపీ చేతులెత్తేసి రాయి విసిరిన వ్యక్తిని పట్టిచ్చినవారికి రెండు లక్షల బహుమతిని ప్రకటించారు. అయితే ఇంత వరకు విసిరిన రాయినే కనిపెట్టలేకపోయారు. మూడు రోజులు గడిచిపోయినా అసలు రాయినే కనిపెట్టలేని పోలీసులు రాయి విసిరిన వ్యక్తిని పట్టిచ్చిన వారికి బహుమతిని ప్రకటించడం రాష్ట్ర ప్రజలను ముక్కున వేలేసుకునేలా చేసింది. పోలీసుల దర్యాప్తు తీరును గమనించిన ప్రజలకు రకరకాల అనుమానాలు వస్తున్నాయి.

### గులకరాయి ఎందుకు దొరకలేదు?

ప్రభుత్వం, పోలీసులు చెప్తున్నట్లుగా ఘటన జరిగి మూడు రోజులు గడిచిపోయినా గులకరాయి ఎందుకు దొరకలేదు అనేదే ప్రజలందర్నీ తొలుస్తున్న ప్రశ్న. సీఎంను తాకిన గులకరాయి పక్కనే పడి ఉండాలి కదా. విజయవాడ సీపీ కాంతి రాణా టాటా చెప్తున్న దాని ప్రకారం సిఎం చుట్టూ భద్రతా సిబ్బంది అంతా మోహరించి ఉన్నారు కదా. ఘటన జరిగిన తర్వాత ఆ ప్రాంతమంతా జల్లెడ పట్టామని చెబుతున్నారు కదా... మరి గులకరాయి ఏమయిపోయింది? ఆదివారం గాజువాకలో టీడీపీ అధినేత చంద్రబాబు మీద గులకరాయి దాడి జరిగింది. వెనువెంటనే ఆ రాయిని గుర్తించారు. అలాగే తెనాలి పర్యటనలో పవన్ కళ్యాణ్‌పైన కూడా రాయి దాడి జరిగింది. రాయితోపాటు రాయి విసిరిన వ్యక్తిని కూడా పట్టుకున్నారు. మరి ఇంత మంది పోలీసులు ఉండి గులకరాయిని గుర్తించకపోవడమేంటీ..? సిఎంను తాకిన రాయి ఆయన్ను గాయపరిచింది. ఆయనకు రక్తం కారింది. ఆ రక్తం మరకలు రాయికి కూడా అంటి ఉంటాయి. ఆ రాయి బస్సు టాప్‌పైనే పడి ఉండాలి. కాదు మరింత ఫోర్స్‌గా విసిరారు అనుకుంటే బస్సు పక్కనైనా పడి ఉండాలి. అలా పడిన రక్తం మరకలు ఉన్న రాయిని పోలీసులు ఎందుకు గుర్తించలేకపోయారు. సాధరణంగా ఒక వీఐపీ మీద దాడి జరిగినప్పుడు దాడికి ఉపయోగించిన ఆయుధాన్ని వెంటనే పోలీసులు స్వాధీనం చేసుకుంటారు. కానీ ఈ ఘటనలో గులకరాయి మూడు రోజులైనా కనిపెట్టలేకపోయారు.

### అసలు రాయి తగిలిందా?

కోడికత్తి డ్రామా మాదిరి సృష్టించిన గులకరాయి డ్రామాలో పోలీసుల దర్యాప్తు తీరును పరిశీలిస్తుంటే అసలు రాయి తగిలిందా అనే అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. అందుకే ఎవరి భద్రతా వైఫల్యంతో అయితే ఈ ఘటన డ్రామా అంతా చోటుచేసుకుందో.. వారితోనే విచారణ జరిపిస్తే నిజం ఎలా తేలుతుందని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రశ్నించారు. డీజీపీ, ఇంటెలిజెన్స్ డీజీ, విజయవాడ సీపీని తప్పించి నిజాయితీ గల అధికారులో దర్యాప్తు చేయిస్తేనే అసలు నిజాలు బయటపడతాయని ఆయన డిమాండ్ చేశారు.

అటు ఎన్డీయే కూటమి నేతలు కూడా గవర్నర్‌ను కలిసి సిఎంకు రాయి తగిలిన ఘటనపై తమ అనుమానాలను వ్యక్తం చేశారు. దీనిపై సీబీఐతో విచారణ జరిపించి నిజాలు నిగ్గు తేల్చాలని ఎన్నికల సంఘాన్ని కోరారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి.. విజయవాడ సీపీ క్రాంతిరాణా టాటా, ఐజీ రవిప్రకాశ్‌లను పిలిపించి ఆరా తీశారు. పూర్తిస్థాయి నివేదిక కోరారు. గతంలో ప్రధాని మోదీ ఎన్నికల ప్రచార సభ సమయంలోనే ఈ పోలీసు బాసుల నిర్వాకం కారణంగా భద్రతా వైఫల్యం చోటుచేసుకుంది. ఇదే డీజీపీ, ఇదే ఇంటిలిజెన్స్ డీజీ ఉంటే రానున్న రోజుల్లో ఎన్నికల ప్రచారం గానీ, ఎన్నికల నిర్వహణ గానీ సజావుగా సాగుతుందన్న నమ్మకం లేదు. కాబట్టి వీరిని మార్చి నిజాయితీ గల అధికారులను తేవాల్సి ఉంది. అలాగే గులకరాయి డ్రామాను కూడా నిగ్గు తేల్చాల్సి ఉంది.





## ఎక్కడ చూసినా జనమే..
# బాబుపైన అభిమానమే..

ఉత్తరాంధ్ర ఉప్పొంగిపోయింది. తీరం చిన్నబోయేంతగా జనసంద్రమైంది. ఎక్కడ చూసినా జనమే. బాబుపైన పెల్లుబికే అభిమానమే. ఉత్తరాంధ్ర తిల్లిపోయింది. కదిలొచ్చిన చంద్రన్నను చూసుకుని మురిసిపోయింది. ఉత్సాహంతో వెంట పరుగులు తీసింది. చంద్రన్నను ఆలింగనపర్చింది. 'నేనున్నా, వస్తున్నా, మీ కలలకు రెక్కలిస్తున్నా, నవ్యాంధ్రను ఆవిష్కరిస్తున్నా' అంటూ సముద్ర ఘోషను మించి సాగిన చంద్రన్న ఉద్యాన సంకల్పానికి ఉత్తరాంధ్ర ఉక్కిరిబిక్కిరయ్యింది. చంద్రన్నను చూస్తూ.. చంద్రన్నను వింటూ.. చంద్రన్నకు చేతులూపుతూ.. చంద్రన్నను గుండెల్లోకి నింపుకుంటూ.. చంద్రన్న వెంట దండులా కదిలింది.

నువ్వే మా ఆనందం, నువ్వే మా అభిమానం, నువ్వే మా ఉత్తేజం, నువ్వే మా ఉద్వేగం. నువ్వొస్తే రొమ్ము విరుచుకునే ధైర్యం. నిన్ను చూస్తే ఉప్పొంగించే గౌరవం. అన్నా, నువ్వే మా గుండెల్లో నిండిన తెలుగుదేశం.. అంటూ అవ్వా తాతా, అమ్మానాన్నా, అక్కాచెల్లి, అన్నాతమ్ముడు, చిన్నాపెద్దా, పిల్ల మేకా.. ఒకరికొకరు కలుస్తూ.. మహోజనమై, జన తరంగమై, జనసంద్రమై.. చంద్రన్నను చుట్టుముట్టింది. చంద్రన్నను గుండెల్లో పెట్టుకుంది. చంద్రన్నను తనలో కలిపేసుకుంది. ఉత్తరాంధ్రలో తెలుగుదేశానికి ఓ కంచుకోట!!















టీడీపీలో చేరిన టెక్కలి వైసీపీ అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ తమ్ముడు, పలాస 17వ వార్డు కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ దువ్వాడ జయశ్రీ పలువురు వైసీపీ నేతలు. కండువా కప్పి ఆహ్వానించిన చంద్రబాబు నాయుడు.



# భద్రతా వైఫల్యమే రాయిదాడికి కారణం

- రెండురోజులైనా పోలీసులు తేల్చిందేమిటి?
- పోలీసు అధికారిగా విజయవాడ సీపీ కాంతిరాణా అనర్హుడు
- అరచేతి మందంగల రాయి అని సీపీ ఎలా చెబుతారు
- చంద్రబాబుపై రాళ్ల దాడి కేసు ఎంత వరకు వచ్చిందో డీజీపీ చెప్పాలి
- ఎమ్మెల్సీ అశోక్ బాబు డిమాండ్



అమరావతి(చైతన్యరథం): రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిపై శనివారం జరిగిన దాడికి సంబంధించి 48 గంటలు గడిచినా ... [illegible]

### రాయి సైజును కూడా కనుక్కోలేకపోయారు...

[illegible]

### చంద్రబాబుపై రాళ్ల దాడి కేసు ఏమైంది?

[illegible]

### ఆసుపత్రికి ఎందుకు వెళ్ల లేదు?

[illegible]

### డ్రోన్‌లు ఎందుకు ఉంచేశారు?

[illegible]

### నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

[illegible]

# అన్ని ఆధారాలున్నా బుకాయిస్తున్న అవినాష్‌రెడ్డి



- వివేకా హత్య సమయంలో అవినాష్, ఎర్ర గంగిరెడ్డి మధ్య ఫోన్‌కాల్స్
- గొడ్డలిపోట్లతో రక్తపు మడుగులో ఉంటే గుండెపోటని ఎందుకు చెప్పారు
- వివేకా హత్యపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన సునీత

హైదరాబాద్: [illegible]

### అవినాష్ అనుచరులు పట్టారు..

[illegible]

### షర్మిల పాదయాత్ర చేసినప్పుడు ఇలా అనలేదే?

[illegible]

# వాల్మీకుల గొంతు కోసిన వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి

అత్యంత ప్రాధాన్యత ఇచ్చింది తెలుగుదేశం పార్టీ : కూటమి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు



## జగన్‌కు ఇచ్చిన ఒక్కఛాన్స్ అయిపోయింది

- ఇక ఇంటికి పోవడమే మిగిలింది : బికె పార్థసారథి



## ఇంటింటి ప్రచారంలో పుట్టా

- ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించాలని వినతి



## ఓర్వకల్లు మండలంలో వైసీపీకి భారీ షాక్

- 200 కుటుంబాలు టీడీపీలో చేరిక...



# బొజ్జల సమక్షంలో టీడీపీలో చేరిన రజకులు



# మున్సిపల్ కార్పొరేషన్‌లో పెద్దఎత్తున అవినీతి

రెండు కోట్ల మేర నిధులు స్వాహా.. పట్టించుకోని అధికారులు - చర్యలు చేపట్టాలని టీడీపీ నేత సప్తగిరి ప్రసాద్ డిమాండ్



చైతన్యరథం

## జగన్‌ను నమ్మితే అంతే సంగతులు



**- మాయ మాటలు చెప్పేందుకు మళ్ళీ వస్తున్నాడు**

**- గుడివాడలో టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము ఎన్నికల ప్రచారం**

గుడివాడ (చైతన్యరథం): జగన్ ను నమ్మితే అంతే సంగతులు అని, గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయని జగన్... మరోసారి తన మాయ మాటలతో ప్రజల్ని మభ్య పెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని నియోజకవర్గ టీడీపీ కూటమి అభ్యర్థి వెనిగండ్ల రాము వ్యాఖ్యానించారు. సోమవారం గుడివాడ పట్టణంలోని 34వ వార్డులో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో వెనిగండ్ల రాము పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... 2019ఎన్నికల ప్రచారంలో లబ్ధిదారులు అందరికీ టిడ్కో ఇల్లు ఉచితంగా ఇస్తానని ప్రకటించారని, ఐదేళ్లు గడిచిన నేటికి ఒక్కరికి కూడా లబ్ధి కల్పించలేదన్నారు. చంద్రబాబు గుడివాడ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి పెట్టారని, ఎన్నికల అనంతరం గుడివాడ అభివృద్ధికి ఆయన భరోసా ఇచ్చారని అన్నారు. రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా గుడివాడను తీర్చి దిద్దుతానని ప్రజలకు హామీ ఇస్తున్నామని అన్నారు. గుడివాడను వైసీపీ నాయకులు గంజాయి వాడగా మార్చేశారని, విచ్చలవిడిగా గంజాయి విక్రయాలతో యువత పెడదారి పడుతున్నారని అన్నారు. ప్రశ్నించిన వారిపై దాడులకు పాల్పడుతూ అరాచకం సృష్టిస్తున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని వెనిగండ్ల రాము పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానం మెరుగుపర్చుకుంటే

# అమెరికాలో విస్తృత అవకాశాలు

### ఎన్ఆర్ఐ యూఎస్ఏ కోఆర్డినేటర్ జయరాం కోమటి



**గుంటూరు (చైతన్యరథం):** సాంకేతిక పరిజ్ఞానం మెరుగుపర్చుకుంటే అమెరికాలో విస్తృత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉన్నాయని కోమటి జయరాం కోమటి అన్నారు. గత ఆదివారం గుంటూరు కమ్మ జనసేవా సమితిలో జరిగిన ఆత్మీయ సమావేశంలో తానా పూర్వాధ్యక్షులు, ఎన్ఆర్ఐ టీడీపీ యూఎస్ఏ కోఆర్డినేటర్ జయరాం కోమటి, జీడబ్ల్యూటీసీఎస్ పూర్వాధ్యక్షులు సత్యనారాయణ మన్నె ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి సామినేని కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జయరాం కోమటి మాట్లాడుతూ.. సాంకేతిక పరిజ్ఞానం మెరుగుపర్చుకుంటే అమెరికాలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. దృఢ సంకల్పంతో విద్యార్థినులు ముందడుగు వేయాలి. హాస్టల్ నూతన భవనానికి తమ వంతు ఆర్థిక సాయం అందిస్తామన్నారు. అమెరికాలో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించామని తెలిపారు. కష్టపడి ఇష్టంతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలిపారు. భావి తరాల అభ్యున్నతికి, ఈ రాష్ట్ర అభివృద్ధిలో ఎన్ఆర్ఐ లు కీలకపాత్ర పోషిస్తారు.

సత్యనారాయణ మన్నె మాట్లాడుతూ.. ఎంతో క్రమశిక్షణతో హాస్టల్ ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. ఇక్కడ ఉన్న ప్రతి విద్యార్థిని జీవితంలో బాగా రాణించి ఈ సంస్థ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరుకుంటున్నామన్నారు. విద్యార్థినుల భవిష్యత్ ను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు తమ సహాయసహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు.

సామినేని కోటేశ్వరరావు మాట్లాడుతూ.. హాస్టల్ అభివృద్ధికి ఇక్కడ ఉన్న పెద్దలందరూ ఎంతగానో తమ సహాయ సహకారాలు అందజేశారు. 13 సంవత్సరాల క్రితం జరిగిన సభలోనూ వీరందరూ పాల్గొని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. అమెరికాలో చాలా ప్రాముఖ్యమైన సంస్థ తానాను జయరాం కోమటి సమర్థంగా నిర్వహిస్తున్నారు. భారతదేశం నుంచి వెళ్లిన వారి సమస్యలను పరిష్కరించడంతో పాటు వారికి అన్ని విధాలుగా అండగా నిలవడం అభినందనీయం. భవిష్యత్ లోనూ హాస్టల్ కు అండగా నిలవడంతో పాటు సేవా కార్యక్రమాలు మరింత ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు మిర్చియార్డ్ మాజీ ఛైర్మన్ మన్నవ సుబ్బారావు, గోరంట్ల పున్నయ్య చౌదరి, వడ్లమూడి నాగేంద్రం, గంటా పున్నారావు, రాయపాటి గోపాలకృష్ణ, కొత్తపల్లి రమేష్ చంద్ర, పెద్ది సాంబశివరావు, వల్లూరి సంజయ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అతిథులను ఘనంగా సత్కరించారు.

## నాలుగేళ్ల పదవిలో ఉన్న తోట చేసిన అభివృద్ధి శూన్యం : వేగుళ్ల



**- జనసేన తెలుగుదేశం బిజెపి ఉమ్మడి ఆత్మీయ సమావేశం విజయవంతం**

మండపేట (చైతన్యరథం): నియోజకవర్గానికి నాలుగేళ్ల పదవిలో ఉన్న తోట త్రిమూర్తులు చేసిన అభివృద్ధి శూన్యమని, మళ్లీ ఒక్క ఛాన్స్ఇవ్వండంటూ ఎన్నికల ప్రచారంలో అడగడం హాస్యాస్పదంగా ఉందని ఎమ్మెల్యే జోగేశ్వరరావు మండిపడ్డారు. జనసేన, బీజేపీ, టీడీపీ ఈ కూటమి (మూడు) ఒకే కుటుంబంగా తాను ఆదరించి ముందుకు వెళతానని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మండపేట బాబు అండ్ బాబు కన్వెన్షన్ హాల్లో జరిగిన జనసేన, టీడీపీ, బీజేపీ పార్టీల ఉమ్మడి ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కూటమి అభ్యర్థి ప్రకటన అనంతరం నియోజకవర్గంలో తొలిసారిగా జరిగిన ఈ సభ జన ప్రభంజనంతో హోరెత్తింది. మొన్నటి వరకు తమ మధ్య నెలకొన్న చిన్నపాటి మనస్పర్థలు పక్కన బెట్టి నాయకులంతా ఒకటయ్యారు. మూడు పార్టీల నాయకులు చేతులు కలిపి కూటమి గెలుపే ఏకైక లక్ష్యంగా, వైసీపీ ఓటమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగాలనీ నిర్ణయించారు. నియోజకవర్గం నలుమూలల నుండి ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలిరావడంతో కుర్చీలు సరిపోక కొందరు బయటే వుండిపోయారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఎన్నికల ప్రచారంలో భాగంగా తనకు ఒక ఛాన్స్ ఇవ్వమని అడుగుతున్నాడని అయితే ఈ నాలుగు సంవత్సరాలలో అధికారంలో ఉండి ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకుండా ప్రజలకు ఏం చేశారని అన్నారు. మళ్లీ అవకాశం ఇవ్వండి ఏ విధంగా అడుగుతున్నారన్నారు. ఉమ్మడి అభ్యర్థిగా తనను గెలిపిస్తే జనసేన బీజేపీ తెలుగుదేశం కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా తాను వెన్నంటే ఉంటానని మాట ఇచ్చారు. తనది అందరినీ కలుపుకుపోయే మనస్తత్వమే కానీ సెటిల్మెంట్లు చేసే వ్యక్తి కాదన్నారు. అలా అని ఏ కార్యకర్త జోలికి వచ్చిన ఊరుకునేది లేదన్నారు ఒక చెంప మీద కొడితే మరో చెంప చూపించడానికి తను గాంధీ మహాత్ముని కాదని రెండు చెంపలు వాయిస్తానని హెచ్చరించారు.

జనసేన పార్టీ ఇంచార్జ్ వేగుళ్ల లీలా కృష్ణ మాట్లాడుతూ.. పార్టీ టికెట్ ఆశించడం వాస్తవమేనని అయితే పొత్తులో భాగంగా టికెట్ జోగేశ్వరరావు రావడంతో పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నుండి బలమైన హామీ కోసం మాత్రమే ఇప్పటివరకు వేచి ఉన్నానన్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ తనకు సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారని చెప్పారు. ఇప్పుడు జోగేశ్వరరావు గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతామని తనను ఎమ్మెల్యేగా అఖండ మెజారిటీతో గెలిపించి తీరుతామని ఆయన అన్నారు.

బిజెపి కన్వీనర్ కోటిపల్లి సాయిరాం, మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలకు పార్టీ నిబంధనలకు కట్టుబడి బీజెపి నాయకులు, కార్యకర్తలు ఎప్పుడు పని చేస్తామని ఆయన అన్నారు. అదేవిధంగా ఉమ్మడి అభ్యర్థి వేగుళ్ళ జోగేశ్వరరావు ఎమ్మెల్యేగా గెలిపించుకునేందుకు తాము అహర్నిశలు కష్టపడతామన్నారు.

మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు వరప్రకాష్ మాట్లాడుతూ.. గతంలో నలుగురు పొరుగురు వారు వచ్చారని వచ్చిన ప్రతి ఒక్కరు మేము ఇక్కడే ఉంటాము మీకు సేవ చేస్తామని మాటలు చెప్పిన వారే తప్ప ఏ ఒక్కరు ఇక్కడ లేరని ఇప్పుడు వచ్చిన తోట కూడా ఆకోవకు చెందినవాడేనని ఎన్నికల తర్వాత పుట్టింటికి ఖచ్చితంగా వెళ్లిపోతాడని ఆయన అన్నారు. అదేవిధంగా ప్రశాంతమైన మండపేటలో మునుపెన్నడూ చూడని విధంగా ప్రజలపై విరుచుకుపడుతున్న ఈ సెటిల్మెంట్ బ్యాచ్ లను సెటిల్ చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ధన దాహమే ఉన్న నాయకులకు ఓటు వేస్తే మనకు భవిష్యత్తు ఉండదని ఆయన అన్నారు.

## పల్లెల అభివృద్ధే టీడీపీ లక్ష్యం : అయితాబత్తుల ఆనందరావు



**అమలాపురం (చైతన్యరథం) :** పల్లెల అభివృద్ధే టీడీపీ లక్ష్యమని అయితాబత్తుల ఆనందరావు వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గంలోని అమలాపురం రూరల్ మండలం పేరూరు గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి టీడీపీ మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలన్నారు. వైసీపీకి ఓటు వేస్తే అరాచకానికి మద్దతు పలికినట్టేనన్నారు. అదే టీడీపీకి ఓటు వేస్తే ఒక ఓటుతో రెండు ప్రయోజనాలు ఉంటాయన్నారు. పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెన్షన్ 6 వేలు ఇస్తామన్న ప్రకటనపై

# ఆనందం వ్యక్తం చేసిన దివ్యాంగులు



**- సత్యానందరావుకు మద్దతు తెలిపి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం**

కొత్తపేట (చైతన్యరథం): రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే దివ్యాంగులు 6 వేలు పెన్షన్ ఇస్తామని నారా చంద్రబాబునాయుడు ప్రకటించడంతో వికలాంగులు ఆనందం వ్యక్తం చేశారు. కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన,భాజపా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావుకు మద్దతు తెలిపి, వాడపాలెం కార్యాలయం వద్ద చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గంలోకి 4 మండలాల దివ్యాంగులు పాల్గొన్నారు.

## కూటమిని అడ్డుకోలేక వైసీపీ నేతల అసత్యప్రచారం

**- ఎన్డీయే కూటమి అభ్యర్థి తంగిరాల సౌమ్య**

**- మొండితోక బ్రదర్స్‌కు ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలి**



నందిగామ (చైతన్యరథం): కూటమిని అడ్డుకోలేక వైసీపీ నేతలు అసత్య ప్రచారానికి దిగుతున్నారని వారి మాటలు నమ్మొద్దని మొండితోక వసూల్ బ్రదర్స్ మాటలు అసలే నమ్మొద్దని టీడీపీ,జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. నందిగామ పట్టణం 4వార్డులో కూటమి ఉమ్మడి నేతలతో కలసి సూపర్‌సిక్స్ పథకాలపై ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి అందరినీ కలసి ఆప్యాయంగా పలకరిస్తూ నందిగామ నియోజకవర్గ అభివృద్ధి చేసేందుకు అవకాశం కల్పించాలని కోరుతూ ఓట్లను అభ్యర్థించారు. స్థానికుల నుంచి అపూర్వ స్వాగతం లభించింది. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ.. మరోమారు సానుభూతి కోసం జగన్ రాయితో కొట్టించుకున్నారన్నారు.

తోడబుట్టిన తల్లి, చెల్లిని రాష్ట్రం వదిలిపోయేలా చేసిన జగన్‌కు సానుభూతి ఎలా వస్తుందని ప్రశ్నించారు. ఎన్డీఏ అధికారంలోకి వస్తే, ప్రతి రైతుకు రైతుబంధు పథకాలు, యువతకు యువగళం, బీసీ రక్షణ చట్టం, ఇంటింటికీ, సురక్షిత మంచినీరు, పూర్ టూ రిచ్ వంటి పథకాలను అందిస్తామన్నారు. నిరంకుశ వైసీపీని గద్దె దించే సమయం వచ్చిందన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఓటుతో ఫ్యాన్ మూడు రెక్కలను ముక్కలు చేసి, మొండితోక బ్రదర్స్ ను శాశ్వతంగా సాగనంపాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎన్డీయే కూటమి నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చైతన్యరథం

# ఆర్‌సీబీపై సన్‌రైజర్స్ ఘన విజయం!



### - ఐపీఎల్‌లో తన రికార్డును తానే అధిగమించిన సన్‌రైజర్స్.. 288 పరుగుల భారీ స్కోరు

ఐపీఎల్ 2024 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) పరాజయాల పరంపర కొన సాగుతోంది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో సోమవారం జరిగిన హైస్కోరింగ్ గేమ్‌లో ఆర్‌సీబీ 25 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఇది సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు నాలుగో విజయం కాగా.. ఆర్‌సీబీకి ఆరో పరాజయం. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్దీత 20 ఓవర్లలో 3 వికెట్లకు 287 పరుగుల భారీ స్కోర్ చేసింది. ట్రావిస్ హెడ్(41 బంతుల్లో 9 ఫోర్లు, 8 సిక్స్‌లతో 102) సెంచరీతో చెలరేగగా.. హెన్రీచ్ క్లాసెన్(31 బంతుల్లో 2 ఫోర్లు, 7 సిక్స్‌లతో 67), ఎయిడెన్ మార్క్‌రమ్(17 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 32 నాటౌట్), అబ్దుల్ సమద్(10 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 37 నాటౌట్) మెరుపులు మెరిపించారు. ఆర్‌సీబీ బౌలర్లలో లూకీ ఫెర్గూసన్ రెండు వికెట్లు తీయగా.. రీస్ టోప్లీ ఓ వికెట్ పడగొట్టారు. ఇదే సీజన్‌లో ఉప్పల్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌పై 277/3 పరుగుల రికార్డ్ నమోదు చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్.. తాజా మ్యాచ్‌తో ఆ ఘనతను అధిగమించింది.

**దినేశ్ కార్తీక్ ఒంటరి పోరాటం..**

అనంతరం లక్ష్యచేధనకు దిగిన ఆర్‌సీబీ నిర్దీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 262 పరుగులే చేసి ఓటమిపాలైంది. దినేశ్ కార్తీక్(35 బంతుల్లో 5 ఫోర్లు, 7 సిక్స్‌లతో 83), ఫాఫ్ డుప్లెసిస్(28 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్స్‌లతో 62)హాఫ్ సెంచరీలతో చెలరేగినా ఫలితం లేకపోయింది. విరాట్ కోహ్లీ(20 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 42) సైతం మెరుపులు మెరిపించాడు. సన్‌రైజర్స్ బౌలర్లలో ప్యాట్ కమిన్స్(3/43) మూడు వికెట్లు తీయగా.. మయాంక్ మార్కండే(2/46) రెండు వికెట్లు తీసాడు. నటరాజన్‌కు ఓ వికెట్ దక్కింది.

**కొంపముంచిన నోబాల్..**

సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటింగ్ సందర్భంగా యశ్ దయాల్ చేసిన తప్పిదం ఆర్‌సీబీ కొంపముంచింది. 18 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద అబ్దుల్ సమద్ క్యాచ్ ఇచ్చాడు. కానీ ఈ బంతి నోబాల్ కావడంతో అతను ఔటయ్యే ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. ఈ అవకాశంతో చెలరేగిన అతను మార్క్‌రమ్‌తో కలిసి 57 పరుగులు జోడించాడు.

ఇది లీగల్ డెలివరీ అయ్యుంటే అబ్దుల్ సమద్ ఔటయ్యేవాడు. అప్పుడు సన్‌రైజర్స్ 260 పరుగులకు పరిమితమయ్యేది. అదే జరిగి ఉంటే ఆర్‌సీబీ గెలవడానికి ఆస్కారం ఉండేది.

**అదిరిపోయే ఆరంభం..**

288 పరుగుల భారీ లక్ష్యచేధనకు దిగిన ఆర్‌సీబీకి ఓపెనర్లు కోహ్లీ, ఫాఫ్ డుప్లెసిస్ అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. భారీ షాట్లతో సన్‌రైజర్స్ బౌలర్లపై విరుచుకుపడ్డారు. తొలి వికెట్‌కు 80 పరుగులు జోడించిన అనంతరం కోహ్లీని మయాంక్ మార్కండే ఔట్ చేయగా.. క్రీజులోకి వచ్చిన విల్ జాక్స్ దురదృష్టవశాత్తు రనౌటయ్యాడు.

రజత్ పటీదార్(9), సౌరవ్ చౌహాన్(0 దారుణంగా విఫలమవ్వగా.. దినేశ్ కార్తీక్ చెలరేగాడు. మహిపాల్ లోమ్రోర్(19), అనూజ్ రావత్(8) సాయంతో ధాటిగా ఆడిన అతను 23 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అనంతరం భారీ షాట్లతో చెలరేగిన దినేశ్ కార్తీక్.. జట్టును లక్ష్యానికి దగ్గరగా తీసుకెళ్లే ప్రయత్నం చేశాడు. కానీ అతన్ని నటరాజన్ ఔట్ చేయడంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయం లాంఛనమైంది.







## సినిమాలకంటే బయటే విలన్లు ఎక్కువ: విశాల్



హీరో విశాల్ హీరోగా, డైరెక్టర్ హరి డైరెక్షన్ లో తెరకెక్కిన యాక్షన్ ఎంటర్టైనర్ రత్నం. ఏప్రిల్ 26న ఈ సినిమా థియేటర్ల లో రిలీజ్ కాబోతుంది. కాగా 'రత్నం' మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా విశాల్ పలు ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. త్వరలో తాను రాజకీయాల్లోకి వవస్తానని.. 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తానని.. ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే తాను రాజకీయాల్లోకి అడుగు పెడుతున్నానని మొన్న విశాల్ కామెంట్స్ చేసిన సంగతి తెలిసిందే.

కాగా తాజాగా ఈ కామెంట్స్ పై మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. విశాల్ తన సమాధానంలో భాగంగా 'తనకు సినిమాల్లో కంటే బయటే విలన్లు ఎక్కువగా ఉన్నారని హీరో విశాల్ కామెంట్స్ చేశాడు. విశాల్ ఇంకా మాట్లాడుతూ.. 'తన స్వీయ దర్శకత్వంలో తుప్పరివాలన్ - 2 అనే మూవీ చేయనున్నట్లు విశాల్ చెప్పాడు. మే 5న ఈ చిత్ర షూటింగ్ ప్రారంభం కానున్నట్లు విశాల్ క్లారిటీ ఇచ్చాడు.

## పుష్ప-2పై బాలీవుడ్ దర్శకుడు ప్రశంసలు



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ - క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కలయికలో అత్యంత ప్రతిష్టాత్మకంగా వచ్చిన 'పుష్ప- ది రైజ్' చిత్రం అద్భుత విజయాన్ని సాధించింది. దీంతో, పుష్ప2: ది రూల్‌పై భారీ అంచనాలు క్రియేట్ అయ్యాయి. ఈ నేపథ్యంలో బాలీవుడ్ దర్శకుడు అనిల్ శర్మ ఈ సినిమాపై ప్రశంసల వర్షం కురిపించాడు. పుష్ప 2 టీజర్ చూసి.. ఎక్స్ లో ఇంట్రెస్టింగ్ పోస్ట్ పెట్టాడు.

ఇంతకీ తన పోస్ట్‌లో అనిల్ శర్మ ఏం మెసేజ్ పెట్టాడంటే.. 'ఇప్పుడే 'పుష్ప 2' టీజర్ చూశాను. ఈ సినిమా కోసం నేను చాలా ఆత్రుతగా ఎదురుచూస్తున్నాను. 'పుష్ప 2' సూపర్ డూపర్ హిట్ అవుతుంది. పుష్పరాజ్‌గా అల్లు అర్జున్ లుక్, నటన అత్యద్భుతంగా ఉంది." అంటూ పోస్ట్ పెట్టాడు. ఇక పుష్ప 2 టీజర్ విషయానికి వస్తే.. టీజర్ యూట్యూబ్ ను షేక్ చేసింది. బన్నీ గెటప్ అండ్ సెటప్ అదిరిపోయాయి.

సుకుమార్ టేకింగ్, దేవిశ్రీప్రసాద్ నేపథ్యం సంగీతం టీజర్‌కి బాగా ప్లస్ అయ్యాయి. మొత్తానికి టీజర్‌లో అల్లు అర్జున్‌ని మునుపెన్నడూ చూడని సరికొత్త అవతార్‌లో చూపించారు. దీంతో, ఈ టీజర్ సినిమాపై భారీ బజ్‌ని క్రియేట్ చేసింది. అందుకే, 'పుష్ప 2' కోసం ఫ్యాన్స్ రెట్టింపు ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని భారీ ఎత్తున నిర్మించింది. ఈ చిత్రానికి దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందించనున్నారు. ఆగస్టు 15న, 2024లో ఈ చిత్రం రిలీజ్ కాబోతుంది.



## మళ్ళీ పెరిగిన "క్రూ" కలెక్షన్స్!

టబు, కరీనా కపూర్ ఖాన్, కృతి సనన్ ప్రధాన పాత్రల్లో, డైరెక్టర్ రాజేష్ ఏ. కృష్ణన్ దర్శకత్వం లో తెరకెక్కిన కామెడీ థ్రిల్లర్ క్రూ. ఈ బాలీవుడ్ మూవీ మార్చి 29వ తేదీన థియేటర్లలో రిలీజ్ అయ్యి ప్రేక్షకులను, అభిమానులని విశేషంగా ఆకట్టుకుంటుంది. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లతో దూసుకు పోతుంది.

ఈ చిత్రం ఈ వీకెండ్‌కి మరోసారి జోరు కనబరిచింది. ఇప్పటి వరకూ వరల్డ్ వైడ్ గా 131.96 కోట్ల రూపాయల గ్రాస్ వసూళ్లను రాబట్టడం జరిగింది. ఇది సూపర్ రెస్పాన్స్ అని చెప్పాలి. బాలాజీ మోషన్ పిక్చర్స్, అనిల్ కపూర్ ఫిల్మ్స్ అండ్ కమ్యూనికేషన్ నెట్వర్క్ బ్యానర్స్ పై నిర్మించిన ఈ చిత్రం లో దిల్జిత్ దోసంజ్, కపిల్ శర్మ లు కీలక పాత్రల్లో నటించారు.



## శంకర్ కూతురి పెళ్లి వేడుకలో కోలీవుడ్ స్టార్స్

కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ శంకర్ ప్రస్తుతం మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ తో గేమ్ ఛేంజర్, కమల్ హాసన్‌తో భారతీయుడు 2 మూవీస్ చేస్తున్నారు. విషయం ఏమిటంటే, అయన పెద్ద కూతురు ఐశ్వర్యతో తరుణ్ కార్తికేయన్ వివాహం సోమవారం చెన్నైలో ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకకు పలువురు కోలీవుడ్ స్టార్స్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారిలో సూపర్ స్టార్ రజినీకాంత్, లోకనాయకుడు కమల్ హాసన్, సూర్య, కార్తీ, విక్రమ్ హాజరయ్యారు. కాగా శంకర్ కూతురు ఐశ్వర్యకు ఇది రెండో వివాహం. 2021లో ఆమె దామోదరన్ రోహిత్ అనే క్రికెటర్‌ను ఆమె పెళ్లి చేసుకున్నారు. అయితే, కొన్ని వ్యక్తిగత కారణాల రీత్యా రోహిత్‌తో ఐశ్వర్య విడిపోయారు. ఇప్పుడు, అసిస్టెంట్ డైరెక్టర్ తరుణ్ కార్తికేయన్‌ను వివాహం చేసుకున్నారు. మొత్తనికి అంగ రంగ వైభవంగా ఐశ్వర్య, తరుణ్‌ల వివాహం జరిగింది.






NRI TDP Cell
NRITDP
NREACH AP MEET
We cordially invite you for the launch of
NREACH AP Ground Campaign
for 2024 electoral victory of TDP.
Hon'ble Guests
Sri Nara Chandrababu Naidu
National President of TDP
Sri Nara Lokesh
National General Secretary of TDP
Sri T.D. Janardhan
Polit Buro Member
16th April, 2024
11:00 AM to 4:00 PM
TDP Central Office
Mangalagiri
LUNCH
1:00 PM to 2:00 PM
INTERACTIVE PROGRAM
WITH OUR LEADER
@ 2:00 PM to 4:00 PM
Dr. Ravi Kumar Vemuru, NRI TDP President